

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2 ఏప్రిల్ 2024 | 13 పేజీలు

# కొలిక్కిరాని కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపిక







**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

**బోనాల వెంకటేశ్**

ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నిక ఇంకా కొలిక్కి రాలేదు. రాష్ట్రంలో గల 17 పార్లమెంట్ స్థానాలకు దాదాపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ.. కరీంనగర్ స్థానానికి అభ్యర్థిని ప్రకటించక పోవడంపై కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే బీజేపీ ,బీఆర్ఎస్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించి చాలా రోజులవుతున్నది. కానీ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక నానాటికి ఆ పార్టీలో వింత సమస్యగా తయారైంది. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకప్పుడు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ స్థానానికి ఎంపీ అభ్యర్థి ఎంపిక చేయడం సవాలుగా మారింది.ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెం టుకు ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. టికెట్ కోసం కొంతమంది ఆశిస్తున్నప్పటికీ బలమైన అభ్యర్థి లేకపోవడంతో అభ్యర్థి ప్రకటన ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. ఈ క్రమంలో కరీంనగర్‌కు చెందిన స్థానిక నాయకులు కాకుండా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులైన మాజీ ఎంపీ విజయశాంతి, తీన్మార్ మల్లన్న పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇదిలా ఉండగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాజకీయ,సామాజిక లెక్కల ప్రకారం పార్టీ అభ్యర్థి ఎంపిక జరుగుతుందని తెలుస్తుంది. పార్టీ అభ్యర్థి ఎంపిక ఆలస్యంపై కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు జోరుగా చర్చించుకుంటున్నారు.

- బలమైన అభ్యర్థి లేక ప్రకటన జాప్యం...???
- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో వింత సమస్య...
- తెరపైకి కొత్త పేర్లు
- ఎంపి అభ్యర్థి ఎంపికపై పార్టీ నాయకుల్లో జోరుగా చర్చ



# రైతులకు భరోసా కల్పించడం కోసమే రైతు దీక్ష

- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపి బండి సంజయ్ కుమార్
- నేడు కరీంనగర్లో బండి సంజయ్ రైతు దీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

(వివరాలు 2లో)



# కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారు

- రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దు
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారని..రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమన రావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అని అన్నారు.అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతులను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారూ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదు.. మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం (మిగతా 2లో)

## తాగునీటికి కొరత రాకుండా

# వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయండి

- జూన్ 10 లోగా పాఠశాలల రూపురేఖలు మార్చండి
- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటికి కొరత రాకుండా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి ఆదేశించారు. సోమ వారం హైదరాబాద్ నుంచి తాగు నీటి సరఫరా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల (మిగతా 2లో)



# రైతులకు భరోసా కల్పించడం కోసమే రైతు దీక్ష

(మొదటి పేజి తరువాయి)

రైతులు తీవ్ర సంక్షో భంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతు లకు అండగా నిలవా ల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు, మొద్దు నిద్రలో ఉందని, ప్రభుత్వాన్ని మేల్కొల్ప డానికి, రైతులకు భరోసా కల్పించడానికి మంగళ వారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడుతున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మొదటినుండి రైతుల కొసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజేపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరే కంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజేపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటి సాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్య మంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు.

# తాగునీటికి కొరత రాకుండా వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయండి

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాటు, వడదెబ్బ నివారణ చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా గ్రామాల వారీగా కలెక్టర్లు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. అవ సరం ఉన్నచోట బోర్ వెల్స్, పైప్ లైన్స్ వేయిం చాలని సూచించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న బోర్వెల్స్, వ్యవసాయ బావులను తాగునీటి అవసరాలకు వాడుకోవాలని పేర్కొ న్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని సూచిం చారు. ఎక్కడ తాగునీటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు అధికారులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని ఆదేశిం చారు. జిల్లాలు, మండ లాలు, గ్రామాల వారీగా స్పెషల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు.

**ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి..**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని చోట వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు చేపట్టాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గన్నీ సంచుల కొరత లేకుండా చూడాలని, రైతులకు మద్దతు ధర కల్పించే విషయంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో రైతులకు అధికారుల అవగాహన కల్పించాలని సూచించారు.

**జూన్ 10లోగా పాఠశాలల రూపు రేఖలు మారాలి..**

జూన్ 10లోగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు అన్ని కల్పించి ఉత్తమంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాల ని సూచించారు. వేసవి సెలవులు పూర్తయ్యేలోగా పనులన్నీ కంప్లీట్ కావాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సరఫరా, టాయిలెట్స్, అదనపు భవనాల నిర్మాణం, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

**వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి..**

ఉత్తర తెలంగాణ జిల్లాలో టెంపరేచర్ పెరిగిపోతున్నదని, వడదెబ్బ నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు ఇందుకు గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణను రూపొందిం చుకో వాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు పనిచేసే చోట మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీఈవో జనార్ధన్ రావు, డీపీఓ రవీందర్, పౌరసరఫరాల డిఎం రజనీకాంత్, డీసీఎస్ ఓ గౌరీ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ అంజన్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

**సూర్య వేములవాడ టౌన్**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దర్శించుకుని స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకు లు వారికి ఆశీర్వచనం అందజేశారు. వారి వెంట స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉన్నారు. మున్సిప ల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య కనికరపు రాకేష్, చిలుక రమేష్, ఇప్పపుల అజయ్, అన్నారం శ్రీనివాస్, పాత సత్యలక్ష్మి, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమెందర్, నాగుల రాము. తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తున్నాం ...200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుంది.. పెద్దపెల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారు. ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తాం అని అన్నారు.

# గోడిశాలలో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

## - జవాన్ కుటుంబాన్ని ఓదార్చిన బండి సంజయ్

**సూర్య,, సైదాపూర్/హుజురాబాద్**





సైదాపూర్ మండలం లోని గోడిశాల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ నెల్లి రామ కృష్ణ (27) అంత్య క్రియలు, ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి-స్వరూప దంపతుల కుమారుడు రామకృష్ణ ఐదేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. పంజాబ్ రాష్ట్రంలో ఇండో-పాక్ సరిహద్దు వద్ద విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 29న విధులు ముగించుకొని గదిలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. కాగా అతని మృతదేహాన్ని అక్కడి నుంచి ఆర్మీ జవాన్లు స్వగ్రామా నికి ఆదివారం మధ్యాహ్నం తీసుకవచ్చారు. తోటి సైనికులు పార్థివదేహం వద్ద కన్నీటి వీడ్కోలుతో జాతీయ జెండాను, పుష్పగుచ్ఛాన్ని పెట్టి నివాళులర్పిం చారు. అనంతరం అంత్యక్రియాలు పూర్తిచేశారు. గ్రామంలో విషాదఛాయాలు అలుము కున్నాయి. కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు కలిచివేశాయి.

**జవాన్ కుటుంబాన్ని ఓదార్చిన బండి సంజయ్**

పంజాబ్ ఇండో పాక్ సరిహద్దుల్లో ఆత్మహత్యకు పాల్పడిన నెల్లి రామకృష్ణ కుటుంబాన్ని ఆదివారం కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సందర్శించి పరామర్శించారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కందుల శ్రీనివాసరెడ్డి వీరమల రవీందర్ గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

**ఘనంగా జవాన్కు తుది వీడుకోలు**

మృతి చెందిన జవాన్ రామకృష్ణ కు తుది వీడ్కోలు పలికేందుకు స్నేహితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంత దంత సుధాకర్, మాజీ సర్పంచ్ పోగు రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జున్నుతుల భాస్కర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి అంతక్రియలో పాల్గొన్నారు.

# రాజన్నకు పోటెత్తిన భక్తజనం

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సముద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసి పోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామి వారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్యాస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

## - గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - వెదురుగట్టలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య చొప్పదండి**

రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలం వెదురుగట్టలో శ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వరి ధాన్యం బస్తాను తూకం వేసి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాటా ్లడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు యాసంగి ధాన్యాన్ని విక్రయి ంచాలని సూచించారు. వరి పంట దాదాపు కోతకు వచ్చిందని, కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొను గోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొ న్నారు. ఈ కేంద్రాల్లోనే రైత ులకు మద్దతు అందు తుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యత తో తీసుకు వస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రా లను రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి



శ్రీనివాస్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీ కాంత్, అదనపు డిఆర్డిఓ సునీత, డిపిఎం ప్రవీణ్, ఏపీఎం నర్మదా, మండల వ్యవ సాయ అధికారి వంశీ, సివిల్ సప్లైస్ డీటీలు ఉషా, కమలేశ్, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పంట చేతికి వచ్చే స్థితిలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారని , ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ కనికరం లేకుండా వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ ఏమైంది...? రైతుబంధు రూ 15000 .. కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. లోగడ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరించిన విధంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పంట నష్టం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని, . వెంటనే అప్పటి పరిహారం అందించడానికి చర్యలు తీసుకోని రైతులకు ఉపశమనం కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకట్ రెడ్డి ,బత్తుల లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డీ బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు సాయినీమల్లేశం, రంగు భాస్కర్ చారి, జిల్లా అధికార ప్రతినిధిలు అలివేలు సమ్మిరెడ్డి , జానపట్ల స్వామి తదితరులుపాల్గొన్నారు.



# కిట్స్ లో పరివర్తనాత్మక అంశంపై వర్క్‌షాప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

కిట్స్, ఏఐఎంఎల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40 గంటల పాటు కొనసాగే డీవోప్స్ వర్క్ షాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ ప్రారంభం సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్ మొదలగు విషయంలను విద్యార్థులు వివరంగా నేర్చుకోవాలని అన్నారు. కొత్త కొత్త కంప్యూటర్ విజ్ఞానం, సాఫ్ట్ వేర్ ఎప్పటికప్పుడు ఆధునీకరణ చెందుతుందని, వాటిని విద్యార్థులు నేర్చుకోవాలని, అందులో దేవోఉప్స్ అనేది ఒక కొత్త విషయమని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనించాలని, తరగతిలో బోధించే విషయాలు విద్యార్థికి విషయ పరిజ్ఞానం నేర్పిస్తుందని, వృత్తి నైపుణ్యమును ప్రయోగశాలలో, వర్క్ షాప్ లో నేర్చుకోవాలని అన్నారు. యుఎస్ఏ లోని అల్బిసోల్ ఇన్నోవేషన్స్ సహ వ్యవస్థాపకుడు, టెక్రిట్‌లోని సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ క్రాంతి కుమార్, అల్బిసోల్ ఇన్నోవేషన్స్ ప్రఖ్యాత నిపుణులు అనిల్ కుమార్ లు ఏప్రిల్ 1 నుండి మొదటి సెషన్, దేవోఉప్స్ ల్యాండ్ స్కేప్‌ను నైపుణ్యంగా నావిగేట్ చేయడానికి విజ్ఞానం, నైపుణ్యాలతో పాల్గొనే వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో ఎనిమిది భాగాల సిరీస్‌ను బోధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ కే. ప్రవీణ్ కుమార్ రావు, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ కే. రవీంద్ర బాబు, డాక్టర్ కే. ప్రవీణ్ కుమార్ రావు, డి. ప్రశాంత్ కుమార్, ల్యాబ్ అసిస్టెంట్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి పత్రం

**సూర్య తిమ్మాపూర్**

రైతులెదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు నాల్గు నెలలు గడుస్తున్నా కూడా రైతులకిచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు.రెండు లక్షల రుణ మాఫీ తో పాటుగా,రైతు పెట్టుబడి సాయం,అలాగే వరి పంటకు 500 బోనస్ లాంటి హామీలను హామీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేత్రుత్వం లో రైతుల సమస్యల పరిష్కారం కోసం కరీంనగర్ కలెక్టరెట్ ఎదురుగా మంగళవారం జరిగే రైతు దీక్ష కార్యక్రమంలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పాశం రాఘవరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,గర్రెపల్లి యాదగిరి గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.



# నేటి రైతు దీక్షను విజయవంతం చేయండి..

## - బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం కరీంనగర్ లో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం వద్ద తలపెట్టిన రైతు దీక్షను విజయ వంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పంట చేతికోచ్చే సమయంలో సాగునీరు లేక రైతులు అల్లాడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉందన్నారు. పార్లమెంటు పరిధిలో బిజెపి శ్రేణులంతా రైతాంగానికి అండగా నిలవాలన్నారు. మంగళ వారం తలపెట్టిన రైతు దీక్షతోపాటు తదనంతరం రైతులు ప్రధానంగా ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ స్థానికంగా కార్యక్రమాలు చేప ట్టాలని, అలాగే పార్లమెంట్ పరిధిలో అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతు లకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందించాలనే డిమాండ్ తో చేపట్టబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఓటర్ అవగాహన ర్యాలీ

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో ఓటు వినియోగించడంపై ప్రజలకు అవగాహన కోసం పాత మున్సిపల్ కార్యాలయం నుండి హైస్కూల్ మైదానం వరకు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ డిఎంసి శ్రీవాణి, ఎడిఎంసి మల్లీ శ్వరిల అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీష నర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి, సంఘ సభ్యురాలు తమ ఓటు హక్కును విధిగా ఉపయోగించుకోవాలని,సంఘ సభ్యులు కుటు ంబ సభ్యులు తమ యొక్క ఓటును ఓటర్ లిస్టులో సరి చూసు కోవాలని సూచిం చారు. ఏవైనా తప్పులు ఉన్న, కొత్త ఓటర్ నమోదు ఉన్న ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క రు తప్పకుండా తమ ఓటు హక్కును వియోగించుకొనవలెనని తెలిపారు. సంఘ సభ్యులు తమ మీటింగ్ లో ఎజెండా అంశాలలో నమోదు చేసుకోవాలని అయన సూచిం చారు. అనంతరం ఓటు హక్కు విధిగా ఉపయోగిం చుకుంటాం, మిగితా వారికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షులు రాణి, కార్యదర్శి మౌనిక, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజులతో పాటు ఆర్పీలు, ఒబిలు పాల్గొన్నారు.

# ఘనంగా చందా భూలక్ష్మి ద్వితీయ వర్ధంతి...

## - పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించిన మాజీ సర్పంచ్ చందా శ్రీనివాస్



**సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఎన్ని జన్మలెత్తినా తల్లి రుణం తీర్చుకోలేనిదని సైదాపూర్ సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చందా శ్రీనివాస్ తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మాజీ సర్పంచ్ చందా శ్రీనివాస్ తల్లి చందా భూలక్ష్మి ద్వితీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చందా భూలక్ష్మి అందరితో కలివిడిగా ఉంటూ సామాజిక సేవ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేవారు అని గుర్తు చేశారు. అలాంటి భూలక్ష్మి మన మధ్యలో లేకపోవడం బాధాకరమని,వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చందా శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి,వైస్ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి,ఎంపిటిసి సభ్యులు చాంద్ పాషా,వెన్నంపల్లి సొసైటీ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ దొనపాటి రామ్ రెడ్డి,మాజీఎంపీపీ కామినేని వీరేశం,తాజా మాజీ సర్పంచులు కొత్త రాజిరెడ్డి,తాటిపల్లి యుగంధర్ రెడ్డి,కాయిత రాములు, బత్తుల కొమురయ్య,పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, రేగుల సుమలత అశోక్, ఏఈవో తాటిపెల్లి పూర్ణచందర్ రెడ్డి,నాయకులుకొత్త శ్రీనివాస్, గుండా శ్రీనివాస్, బెజగం శ్రీను,రాము, బెజగం లక్ష్మణ్, కొల్లే రాజు, సత్యనారాయణ, కొట్టే వెంకట్ రెడ్డి,పోలు ప్రవీణ్ కుమార్,జితేందర్ రెడ్డి, దొమ్మాటి రమేష్, నూక సంపత్,కోడూరి రాజశేఖర్,బత్తిని శ్రీనివాస్, రమేష్ గౌడ్,రాహుల్, పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 2 ఏప్రిల్ 2024 4


# మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని పోలీస్ స్టేషన్ నూ సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ (ఐపీఎస్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను మరియు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. అలగే బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించ వచ్చునని తెలిపారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాంత వాతావ రణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలనీ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అలాగె అదికారులు, సిబ్బంది సాంకేతి కంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందిం చాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో గొడ´వలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభా వితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయా లని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయా లని, వారి కదలికలపై ఎప్పట ికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నం దున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి. ఉమామహేశ్వర రావు ,సి.ఐ నవీన్, ఎస్.ఐ చిరంజీవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం చౌరస్తా వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్ బషీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నాలుగు పథకాలు అమలు చేశారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను పూర్తిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమంలో జాడి రాజేశం, తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన లక్ష్మణ్, తుమ్మల వెంకటరమణారెడ్డి, దేవి రవీందర్, పొట్లపల్లి సత్యనారాయణ రావు, , మంతెన నరసయ్య, తోడేటి బాలలింగం గౌడ్, భూసారపు అశోక్ గౌడ్, భూసారపు లక్ష్మణ్ గౌడ్, దొనకొండ శంకర్ మంతెన మహేష్, వెంకటస్వామి, లతోపాటు ఎండపల్లి మండలంలోని పలు కుల సంఘాలు మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియార్డు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు

**సూర్య జగిత్యాల**

అభ్యసోత్సవంలో భాగంగా ఐఐటి ఒలంపియార్డు విద్యార్థులకు జరిగిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించి జగిత్యాల జిల్లాకే వన్నె తెచ్చారని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ భోగ రవి ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానం కార్యక్రమంలో ఇస్రో శాటిలైట్ శాస్త్రవేత్త హరినాథ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవార్డులు అందజేశారు.రాష్ట్ర స్థాయిలో 1,2,3 వ స్థానాల్లో నిలిచిన 14మంది విద్యార్థులు పర్ణిక బేత్, శ్రేష్ఠ శ్రీకారుణ్య, అవంతి, మణికంఠ, అర్చన,సాయివర్షిత్ ,యషశ్రీ, ప్రధన్య, చిన్మయి,అభినవ్ రోహన్, మనిధీప్,శ్రీనిక, అవని లు అవార్డులు అందుకున్నారు. విద్యార్థులను ట్రస్మా రాష్ట్ర నాయకుడు యాదగిరి శేఖర్ రావు, అభ్యాస స్కూల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీదేవి,జగిత్యాలకు చెందిన ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్. సృజన , జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి లు అభినందించారు.





## జెడ్పీ చైర్మన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

**సూర్య - కథలాపూర్**

జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని భూషణ్ రావు పేట కాంగ్రెస్ నాయకులు గడ్డం స్వామి రెడ్డి, వాకిటి రాజారెడ్డి లు మండిపడ్డారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ భూషణ్ రావు పేట లో ఎండిన పంటలను పరిశీలించడానికి వచ్చి ఈ ప్రాంతం పై ఎ మాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఎండిన పంటలకు వరద కాలువ ప్రాంతం లోకి రాదని , రాళ్ళవాగు ప్రాంతం లోకి వస్తుందని ఈ విషయము తెలియక ఇక్కడి బారాస నాయకుల అద్వర్యం లో పర్యటించి తమ తప్పును వాళ్ళే ఒప్పుకున్నారని ఎద్దేవాచేశారు. గతంలో వరదల వల్ల నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించని మీరు పదవి పోయాక పంట పొలాల్లో పర్యటించి మొసలి కన్నీరు కారిస్తే రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. పంటలు ఎండాడానికి అసలు కారణం బారాస ప్రభుత్వమేనని,వారి హయాంలో రాళ్ళవాగు కాలువలకు మరమ్మత్తులు చేసి ఉంటే ఈ సమస్య ఉత్పన్నమ య్యేది కాదని అన్నారు. వాస్తవాన్ని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిం చాలని సూచించారు. రాళ్లవాగు కుడి ఎడమ కాలువ మరమ్మత్తుల గురించి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ ఈ , ఎస్ ఈ లతో మాట్లాడి నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తున్నారని ఈ విస యాన్ని బారాస నాయకుల తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో గడ్డం స్వామి రెడ్డి ,వాకిటి రాజారెడ్డి, గడ్డం చిన్నరెడ్డి, కున శ్రీనివాస్, కున అశోక్, తలారి మోహన్ ,తిరుపతి రెడ్డి , బుమారెడ్డి,జెలందర్ రెడ్డి , శ్రీనివాస్ లు ఉన్నారు.

## రోడ్లపై వ్యర్థాలు పడవేయరాదు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని కొబ్బరి బొండాల, చికెన్ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, వ్యాపారస్తులు మీ దగ్గర ఉత్పత్తి అయిన కొబ్బరి బొండాల చెత్తను, చికెన్ వేస్ట్, ఇండ్ల నుంచి వచ్చేటటువంటి బట్టలు, గృహ నిర్మాణ చెత్తను రైల్వే స్టేషన్ రోడ్డు, ఐలాపూర్ రోడ్డు, కల్లూర్ రోడ్డు, ఇతర రహదారుల పైన ఎలాంటి వ్యర్థాలను పడవేయరాదని, అలా ఎవరైనా వేసినట్లయితే భారీ జరిమానా విధించడంతోపాటు తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్ట రిత్యా చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





## రద్దుచేసిన హరిజన చౌకధరల దుకాణం అర్హత కలిగిన వాళ్లకు కేటాయించాలి

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని రద్దు చేసిన హరిజన చౌకధరల దుకాణం ను అర్హత కలిగినవాళ్లకు కేటాయించాలి. హరిజన చౌకధరల దుకాణంలో అవినీతి ఆరోపనలు ఎదుర్కొగా గతంలో కోరుట్ల తహశీల్దార్, ఆర్.ఐ సమక్షంలో రద్దు చేసినట్లు వార్డ్ ప్రజలు తెలిపారు. కాగా ఇదే దుకాణం ఇంచార్జ్ గా ఇతరులకు కేటాయించి ఒడాన్ని గ్రామ యువకులు తప్పుపట్టారు. రద్దు చేసిన రేషన్ షాప్ ను కొత్తగా నోటిఫికేషన్ ద్వారా అర్హత కలిగిన వాళ్లకు కేటాయించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు గ్రామ యువకులు పైడిమడుగులో చౌకదారు దుకాణం వద్ద సోమవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ఆరోపన ఎదుర్కోంటున్న వారికి కాకుండా కొత్తగా అర్హత ఉన్నవాళ్లకు కేటాయించాలని డిమాండు చేశారు. ఈ వినతిపత్రాన్ని పై అధికారులైన, ఆర్డీవో,డీఎస్వో,జిల్లా కలెక్టర్ కు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ప్రదీప్, లంకధర్మయ్య, దుంపల నితిన్, ప్రమోద్, జగన్, మణిదీప్, టి వినయ్ డి లోకేష్ రాకేష్ కె రామకృష్ణ బి మహేష్ బి మహీధర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్టల్స్ లో మూమెంట్ రిజిస్టర్ ఉంచాలి

**సూర్య జగిత్యాల టౌన్**



జిల్లాలో నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ లో మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా మహిళ అధ్యక్షురాలు గంగం జలజ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లా లో ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో చాలా హాస్టల్స్ నడుస్తున్నాయని ఇందులో కొన్ని అనుమతి ఉండి కొన్ని అనుమతి లేకుండా నడిపిస్తున్నారని తెలిపారు. చాలా హాస్టల్స్ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థులపై ఎలాంటి నియంత్రణ లేకుండా ఇష్టానుసారం నడిపిస్తున్నారన్నారు.చాలా హాస్టల్స్ విద్యార్థుల మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయకుండా సెక్యూరిటీ గార్డు లేకుండా ఇష్టానుసారం నడిపిస్తున్నారని దీని వలన కొంత మంది విద్యార్థులు అడిగేవారు లేరని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు.చాలా ప్రైవేట్ హాస్టల్స్ వ్యాపార దృక్పథం తో నడిపిస్తున్నారే తప్ప విద్యార్థుల రక్షణ పై ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని అన్నారు.ఇకనైనా అధికారులు ప్రైవేట్ హాస్టల్స్ పై నిఘా ఏర్పాటు చేసి హాస్టల్స్ ఏర్పాటు అనుమతి ఇచ్చేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్టల్స్ మూసివేయాలని అట్టి నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ అధికారి నాగమణి

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని గ్రామంలలో మాదాపూర్ పైడిమడుగు మోహన్ రావు పేట.. వెంకటాపూర్ ధర్మారం.. ఐలాపూర్.. గ్రామాలలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి నాగమణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . వరి పంట కోసే సమయంలో హర్వెస్టర్ మర వేగం 16 నుండి 18 ఉండేలా చూడాలి తద్వారా చెత్త, తప్ప తాలు ఉంటే అక్కడే శుభ్రం అవుతాయని,రైతులు తాము వరి కోసిన తర్వాత శుభ్రపరిచి సెంటర్ కి తీసుకు రావలసిందిగా కోరారు. రైతులు మహిళ సంఘ సభ్యులకు సహకరించి నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని మరియు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి శివ, ఏపీఎం శంకర్ సీసీలు సురేందర్ శాంత లావణ్య గ్రామాల రైతులు వివో ఏలు సుజాత లత .అనురాధ లావణ్య సింధుజ హరీష్ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**సూర్య - సుల్తానాబాద్**

రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా అడిషినల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో వారం రోజులలో



జిల్లా వ్యాప్తంగా 305 ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలను పొందాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, పిఎసిఎస్ సీఈవో బూరుగు సంతోష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సయ్యద్ హమీద్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఒలంపియాడ్ పరీక్షలో నోబెల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

హైద్రాబాద్ ఈ-అభ్యాస్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సాట్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో పెద్దకల్వల నోబెల్ పాఠశాల విధ్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు పాఠశాల కరెస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ వివరాలు వెళ్ళడించారు. 6వ తరగతి చదువుతున్న శ్రీరామోజు అక్షయ, 7వ తరగతి విద్యార్థిని కారుపాకల సమీక్ష, 8వ తరగతి విధ్యార్థిని అడిచర్ల అష్మిత, 9వ తరగతి విధ్యార్థిని పయ్యావుల రష్మిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. విజేతలకు హైద్రాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో బహుమతులు అందుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత, కో ఆర్డినేటరు బెజ్జంకి రాధిక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన బుర్ర నాగమళ్ళు గౌడ్ కుటుంబ సభ్యులను సోమవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలు పరామర్శించారు. రామగిరి మండలం వెంకట్రావుపల్లికి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్, ఎల్లగౌడ్ ల తండ్రి నాగమల్లు తమ స్వగ్రామం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో నివాసం ఉంటుండగా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఓదెల జడ్పిటిసి గంట రాములు, కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు ధర్మల రాజసంపత్, కాపురవేన భాస్కర్, మేడగొని రాజన్న, తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి దాసరి పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బైరం రమేష్ తండ్రి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు దేవయ్య, సదయ్య తదితరులున్నారు.



## ఓసీపీ - 1 ఉద్యోగులకు అభినందనలు

**-స్వీట్ ప్యాకెట్లు, జ్ఞాపికలు అందజేత**

**-ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు గాను ఓసీపీ-1 ఉద్యోగులకు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర. సుధాకర్ రావు అభినందనలు తెలిపారు. సోమవారం ఓసీపీ-1 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమమునకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు జ్ఞాపికతో పాటు స్వీట్ ప్యాకెట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఓసీపీ-1 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను,123 శాతం తో 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు గాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించుకోవాలని కోరారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా పలువురు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల ను అందజేసి, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, జక్కుల దామోదర్ రావు, కిషన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ అధికారి కోటయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, ఫిట్ సెక్రటరీలు డి.టి రావు, జి. వెంకటస్వామిలతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పుట్ట మధుకర్ పరామర్శ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్ తండ్రి బుర్ర నాగమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా సోమవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్,ఓదెల జెడ్పిటిసి గంట రాములు, నాయకులు సుముఖం మల్లారెడ్డి, కూకట్ల నవీన్, తదితరులున్నారు.





## కరాటే విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం

**సూర్య- పెద్దపల్లి రూరల్**

మండలంలోని బ్రాహ్మణపల్లి ఆదర్శ యుపీఎస్ పాఠశాలలో బిఎంఆర్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి బెల్ట్ గ్రౌండింగ్ పోటీలు నిర్వహించారు. 4 జిల్లాల నుండి 150మంది విధ్యార్థులు పోటీలో పాల్గొనగా 50 మంది విధ్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అకాడమీ డైరెక్టర్ బండారి సంతోష్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసి, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, మాజీ సర్పంచ్ కాంపెల్లి రఘు అభినందించారు. కార్యక్రమంలో కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి కర్రే వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ రాము, లక్ష్మన్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, మంచిర్యాల కోచ్ లు రణదీప్, గణేష్, వినయ్, అభిలాష్, అభిషేక్, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మదర్ థెరిస్సా కళాశాలలో స్కిల్స్ ట్రైనింగ్ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రముఖ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ వారిచే టాస్క్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అను అంశంపై మూడు రోజులపాటు జరిగే ట్రైనింగ్ ప్రోగ్రామును కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ రీజినల్ మేనేజర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నూతన మెలుకువలు నేర్చుకునేందుకు వీలుగా అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలు కల్పించబడ్డాయని ప్రశంసించారు. మహేంద్ర ప్రైడ్ ట్రైనర్ అమూల్య మాట్లాడుతూ విద్యార్థులు అత్యంత క్రమశిక్షణ మరియు అంకితభావంతో ఉండడం కళాశాల యొక్క విలువలకు నిదర్శనం అని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనునది ఉద్యోగ సాధనలో అత్యంత ముఖ్యమైనదని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ అనునది చాలా విశిష్టమైన సంస్థ అని వారు తమ కాలేజీని ఎంపిక చేయడం మరియు తమ విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అను అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇందులో భాగంగా అకౌంట్స్ అధికారి పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ఐ కి వాలీబాల్ క్రీడాకారులు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి ఎస్ఐ గా పని చేసి బదిలీపై వెళ్లిన కటికె రవిప్రసాద్ ను సోమవారం వాలీబాల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ప్రతి రోజు సెంటినరీ కాలనీ లోని సింగరేణి రాణి రుద్రమదేవి స్టేడియంలో ఎస్ఐ రవిప్రసాద్ రన్నింగ్ చేస్తూవుంటాడు. ఈ క్రమంలో గోదావరిఖనికి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ ల సంఘం అధ్యక్షుడు బొద్దుల జగన్, పీవీరావు, బుద్దుల రవీందర్, పోరండ్ల శ్రీకాంత్, తన్నీరు ప్రదీప్, గుండారం శ్యామ్, కుంట చక్రి, కాసిపేట రాము, ప్రణయ్, పిట్ల రాజశేఖర్, కలికోట బ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యానికి దూరంగా క్రీడా ప్రాంగణాలు

## - క్రీడా పరికరాలు పంచాయతీకార్యాలయాలకే పరిమితం

**సూర్య వేములవాడ**

గ్రామీణ క్రీడలను,ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామీణ యువతకు క్రీడలపై మక్కువ పెంచాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2022 లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ లక్ష్యం మంచిదే కాని వసతుల కల్పనలో కనీస సౌకర్యాలను కల్పించక పోవడం నిర్లక్ష్యంగా కనిపిస్తుందని క్రీడా కారులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి దూరంగా క్రీడా ప్రాంగణాలు ఉన్నాయని, ఆటల కోసం లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన క్రీడా పరికరాలు గ్రామపంచాయతీ కార్యాల యాలకే పరిమితమయ్యాయని క్రీడాకారులు తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తరుణంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 20 వేల రూపాయల విలువ కలిగిన కేసిఆర్ స్పోర్ట్స్ క్రికెట్ కిట్లను, 16 వేల రూపాయలు వాలీబాల్ కిట్లను గ్రామ పంచాయతీలకు అందజేశారు. క్రికెట్ కిట్లల్లో రెండు క్రికెట్ బ్యాట్లు,



రెండుబ్యాటింగ్ గ్లౌజులు, ఒక వికెట్ కీపింగ్ బ్లౌజ్, 6 క్రికెట్ బాల్స్, వాలీబాల్ కిట్లో నాలుగు సింథటిక్ వాలీ బాల్స్, రెండు వాలీబాల్ నెట్లు, ఒక సైకిల్ పంపు, 3 డంబెల్స్, రెండు డిస్క్ త్రో, ఆరు టెన్నికాయిట్ రింగ్స్, 4 స్కిప్పింగ్ రోల్స్, ఒక స్టాప్ వాచ్, మూడు ప్లాస్టిక్ విజిల్స్, టీ షర్ట్స్ కిట్లో ఉన్నాయి. ఈ కిట్స్ పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో క్రీడా పరికరాలను భద్రపరిచారు. వీటిని యువకులు తీసుకుని ఆడుకున్న అనంతరం తిరిగి అప్పగించాలి. క్రీడా పరికరాలు వచ్చాయన్న విషయం చాలా మందికి తెలియదనే చెప్పాలి, కొన్ని గ్రామ పంచాయతీల తమకు అనుకూలంగా ఉన్నవారికి గత గ్రామపంచాయతీ పాలకవర్గం కట్టబెట్టినట్లు విమర్శలు వినివి స్తున్నాయి. క్రీడా ప్రాంగణాలు కూడా అనువైన చోటనిర్మాణాలు చేపట్టక పోవడంతో పాటు బోర్డు లకే పరిమితమై క్రీడా ప్రాంగణాలతో పాటు క్రీడా పరికరాలు పని చేయకుండా పోయాయని క్రీడా కారులు విమర్శిస్తున్నారు.

**-ఉనికి కోల్పోతున్న క్రీడలు**

జిల్లాలో నిర్మించిన ప్రాంగణాలు, మండలాలలో, పల్లెలలో నిర్మించిన క్రీడా ప్రాంగణాల దుస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. నూతన ప్రభుత్వమైన చొరవచూపి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు, క్రీడలను బ్రతికిం చేందుకు చొరవ చూపాలని క్రీడాకారులు కోరుతున్నారు. పూర్తి స్థాయిలో సమీక్షలు నిర్వహించి క్రీడలకు ప్రత్యేక నిధులు విడుదల చేసి క్రీడలకు జీవంపోయాలని క్రీడాకారులు కోరుకుంటున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. సోమవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూతగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# న్యూస్ పేపర్ డీలర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ డీలర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం సోమవారం సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి న్యూస్ పేపర్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల సత్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని న్యూస్ పేపర్ డీలర్స్ కు ఉచితంగా ఈ బైక్ లు, పేపర్ బాయ్స్ కి ఈ సైకిల్ లు అందజేయాలని కోరారు. ఫుడ్ డెలివరీ బాయ్స్ కు ఉన్న విధంగా న్యూస్ పేపర్ డీలర్స్, పేపర్ బాయ్స్ కి కూడా 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వపరంగా సబ్సిడీ రుణాలు అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రాజేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు ఆడపు రవీందర్,అధ్యక్షులు ఎల్లే రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ తో పాటు కార్యవర్గ సభ్యులు జిల్లాలోని పేపర్ డీలర్స్ పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.



# పోలింగ్ సిబ్బందికి పక్కాగా శిక్షణ అందించాలి.

## - వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్

**సూర్య వేములవాడ**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులను సక్రమంగా పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని ఎన్ఐసి సమావేశ మందిరంలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు పి.పి.టి ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరుగుతుందని అన్నారు.పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడుకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ ట్రైనింగ్ నోడల్ అధికారి పి.బి. శ్రీనివాస చారి, మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాల నాయకులపై కేసులను ఎత్తివేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోడు భూముల పోరాటంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలని ప్రజా సంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్ కుమార్ మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కోర్టులో హాజరయ్యారు. అనంతరం నాయకులు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరారు.పోడు రైతుల పక్షాన నిలబడి పేదలకు పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్లతో పోరాడిన ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టు తిప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని అన్నారు.పోడు రైతుల పక్షాన నిలబడిన ప్రజాసంఘాల నాయకులుపై కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ,50 సంవత్సరాలు నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న బీసీ,ఎస్సీ,ఎస్టీల నిరుపేదల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పోడు భూముల హక్కుల పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హక్కు పత్రాలు ఇవ్వకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జూలపల్లి మనోజ్ కుమార్, ఇసంపెల్లి కొమురయ్య, జింక పోచయ్య,గుర్రపు నరేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - బిజెపి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ రాణి రుద్రమ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్రంలోని రైతులకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి రాణి రుద్రమ డిమాండ్ చేశారు. సోమవారం రాణి రుద్రమనేతృత్వంలో బిజెపి నాయకులు రైతులను ఆదుకోవాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు తాలు, తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీని వెంటనే వర్తింప చేయాలన్నారు.

**- నేతన్నల జీవితాలకు భద్రత లేకుండా చేశారు**

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గంలోని నేతన్నల జీవితాలకు భద్రత లేకుండా చేశారని బిజెపి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ రాణి రుద్రమ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆమె మాట్లాడుతూ బతుకమ్మ చీరల పేరిట సిరిసిల్ల నేత కార్మికులకు తాత్కాలిక ఉపాధి మాత్రమే కల్పించారని విమర్శించారు. 14 సంవత్సరాలు సిరిసిల్ల ఎమ్మెల్యే గా ఉన్న కేటీఆర్ ఇక్కడ నేత కార్మికుల జీవితాలకు భరోసా కల్పించలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలు ఇవ్వక పోవడం వల్లే సిరిసిల్ల నేత పరిశ్రమ సంక్షోభంలో కురుకపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ,పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గరిపెల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి



బుగ్గారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం లక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కైలాస్, కొండ నరేష్, సిరిసిల్ల పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు సుంకరి బాలకిషన్,పట్టణ ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న,ఉరగొండ రాజు, మోర శ్రీహరి,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి, అంకారపు రాజు,సుంచు ప్రకాష్, రచ్చ రాహుల్, వేముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసు ఛేదించిన పోలీసులు

## - నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కి తరలింపు - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లో ఈనెల 19న జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నిందితుల వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రూడల్ సదా,రామ్రిబిక్స్ సదా ఇద్దరు నిందితుల్లో ఒకరిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు మరొకరు పరారీలో ఉన్నట్టు వెల్లడించారు . నిందితులు ఉపాధి కోసం బీహార్ రాష్ట్రం నుంచి ఆరు నెలల క్రితం సిరిసిల్లకు వచ్చి భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు. వేములవాడ మండలం కోడి ముంజ గ్రామానికి చెందిన రమ అనే మహిళ కూడా నిందితులతో కలిసి భవన నిర్మాణ పనులలో కూలీగా పని చేసేదని ఆయన వివరించారు .మార్చి 19న నిందితులిద్దరూ తమతో కలిసి పనిచేసే రమను తాము అశోక్ నగర్ లో అద్దెకు ఉంటున్న గదిలోకి ఆహ్వానించి మద్యం తాగించారని, మద్యం మత్తులో ఉన్న మహిళను నిందితుల్లో ఒకటైన రూరల్ సదా అత్యాచారం చేయగా, మరో నిందితుడు రామ్రిబిక్స్ సదా అత్యాచారానికి ప్రయత్నిం చాడన్నారు. అదే సమయంలో మత్తు నుండి బయటకు వచ్చిన రమ ప్రతిఘటించగా ఎవరికైనా చెబుతుందనే భయంతో నిందితులు ఆమె తలపై సిలిండర్ తో కొట్టి, లుంగీతో అదిమి పట్టి హతమార్చారని ఎస్పీ వివరించారు. మహిళను హత్య చేసిన తర్వాత నిందితులు తమ సామాను సర్దుకుని బీహార్ పారిపోయారని ఆయన తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సిరిసిల్ల డిఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల టౌన్ సి.ఐ రఘుపతి, టాస్క్ఫోర్స్ సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ ,టాస్క్ఫోర్స్ సిబ్బంది తో స్పెషల్ టీం ఏర్పటు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా భాగంగా నిందితులలో ఒకరైన రామ్రిబిక్స్ సదాను బీహార్ నందు అదుపులోకి తీసుకొని సిరిసిల్లకు తీసుకువచ్చారు. నిందితుడి వద్ద నుండి మృతురాలు రమను చంపటానికి తలపై కొట్టిన సిలిండర్, నిందితుడు వేసుకున్న రక్తపు మరకలు గల పాంట్ తోపాటు మృతురాలి ఫోన్ ను సీజ్ చేసి నిందితుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ వివరించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు రూరల్ సదాను త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు.హత్య కు సంబంధించి నిందుతులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన అధికారులను,



సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించి రివార్డు లు అందజేశారు.

**- అపరిచితులకు ఇల్లు అద్దెకు ఇవ్వవద్దు**

-గ్రామాల్లో, పట్టణలాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీస్ వారికి సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులకు రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో వారి యెక్క పూర్తి సమాచారం తెలుసుకోని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులకు ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు ఏదైనా గుర్తింపు కార్డ్ తోపాటు, వారి కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ లు తీసుకొని సబంధిత పోలీస్ స్టేషన్లో అందించాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, టాస్క్ఫోర్స్ సి ఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ రమాకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు

## - నిబంధనలు కచ్చితంగా పాటించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - గంగాధరలో పీవో, ఏపీఓల శిక్షణ కార్యక్రమం పరిశీలన

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి తప్పిదాలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి (ఎస్సీ) అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి పీవోలు, ఏపీఓలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పనిచేయాలని సూచించారు. పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలు, సామగ్రిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున తెల్లవారుజామున మొదట మాక్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని సరి చూసుకున్న తర్వాత సమయానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా అసలు పోలింగ్ కార్యక్రమం ప్రారంభించాలని పేర్కొన్నారు. మొదట మాక్ పోలింగ్ నిర్వహిస్తే ఎదురయ్యే ఇబ్బందులు తెలుస్తాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా ముగిసేలా పని చేసిన విధంగానే, పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏమైనా ఇబ్బందులు, సందేహాలు వస్తే పైఅధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. సొంత నిర్ణయాలు తీసుకొని ఇబ్బందులు పడవద్దని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను జాగ్రత్తగా చూసుకొని క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకులా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా సిబ్బంది సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల తహసీల్దార్లు నరేందర్, రమేశ్, రాజమణి, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థి మృతిపై అన్ని కోణాల్లో విచారణ

## - రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య తిమ్మాపూర్**

జ్యోతిష్మతి కళాశాల విద్యార్థి మృతిపై అన్ని కోణాల్లో విచారణ జరిపిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.విద్యార్థి అభిలాష్ మృతిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. మంత్రి బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల రక్షణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవల్సి ఉందన్నారు.ఈ కేసులో పోలీసులు కూడా అన్ని కోణాల్లో విచారించి అతనిది హత్య... ఆత్మహత్యనా అనేది తేల్చాలన్నారు. అభిలాష్ కుటుంబానికి అండగా ఉంటామని శ్రీధర్ బాబు ప్రకటించారు.మరో వైపున మృతుడు అభిలాష్ కుటుంబ సభ్యులు కళాశాల యాజమాన్యంపై సోమవారం ఎల్ఎండి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# సీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## - వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, సుబ్రమ ణ్యేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శివలింగం విగ్రహాలతో పాటు నాగేంద్ర స్వామి, నవగ్రహ, పార్వతీ పరమేశ్వర, ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గత నెల 30న ప్రారంభమైన ఉత్సవాలు నేటి విగ్రహాల ప్రతిష్టా పనతో ముగిశాయి. విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం శుభమూర్తన డప్పు చప్పులతో శ్రీరామ స్మరణతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిం చారు. ప్రతిష్టా పన వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, నల్ల మనోహర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చింత కుంటవిజయ రమణారావు మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామ స్తులు కలిసికట్టుగా ఉండి గ్రామంలో నూతన ఆలయం నిర్మించడానికి పెద్ద మొత్తంలో విరాళాలు సేకరించి అతి తొందరలోనే ఆలయాన్ని సుందరంగా నిర్మించి ఆలయంలో విగ్రహాలను ప్రతిష్టించడం అభినందనీయమ న్నారు. అంజనీపుత్ర ఎస్టేట్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండి పిల్లిరవి ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల మల్ల కౌసల్య శంకర్, మాజీ సర్పంచులు గోనే శ్యామ్, తుల మనోహర్ రావు, మద్దసాని స్వరూప రాజయ్య, కోమల్ల మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సంఘని నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఆలయ కమిటీ సభ్యులు దోమ్మటి రవి, జంగా ప్రభాకర్ రెడ్డి, గాజర్ల వెంకటేష్, దోమ్మటి భాస్కర్, గాజర్ల శ్రీనివాస్, ముద్దసాని సమ్మయ్య, అలుగువెల్లి రమణారెడ్డి, సంగని తిరుపతి, అలుగువెల్లి సంపత్ రెడ్డి, ముదసాని రాజేశం, సంఘని శ్రీనివాస్, అనుముల బుచ్చయ్య, వేద పండితులు తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు సతీష్ శర్మ దుద్దిల్ల మనోహర్ శర్మ, శ్రవణ్ శర్మ తోపాటు ఆయా పార్టీల నాయకులు, పలువురు వేద పండితులు పాల్గొన్నారు.



# ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుంది

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**సూర్య వేములవాడ టౌన్**



ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం వేముల వాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి, నాగయ్య పల్లి లో ప్రభుత్వ విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. వారు మాట్లా డుతూ గత పది సంవత్సరాల నియం తృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు.. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు.. ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.. రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు.. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు.. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హొదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతం అభివృద్ధికి,ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. మల్రిపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు.. పార్టీలకతీతంగా,రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంలో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు..



# కేసీఆర్ ఫామ్ హౌస్ లో పొలం ఎండిందో... లేదో...ప్రజలకు చూపించాలి...

**- లిక్కర్ స్కాం, ఫోన్ టాపింగ్ పక్కదారి పట్టించేందుకే ఈ డ్రామాలు ు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**

**- లస్మక్కపల్లిలో వరి, మొక్కజొన్న పంట పొలాల పరిశీలన**



**సూర్య, వీణవంక**

మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో పొలం ఎండిందో... లేదో...ప్రజలకు చూపించాలని, లిక్కర్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్ పక్క దారి పట్టిం చేందుకు కేసీఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆరోపించారు. వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామ చివరి ఆయకట్టును రైతులతో కలసి ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇలాఖలో కావాలనే పొలం ఎండబెట్టి డ్రామాలు ఆడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు పుష్కలంగా అందుత ందని రైతులు చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాలేదని, పంటలు ఎండుతున్నాయంటూ గగ్గోలు పెట్టడం సిగ్గు చేటని అన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఒక గుంటలో కూడా పంట ఎండలేదన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్ లో పొలం ఎండిందో లేదో ప్రజలకు చూపించాలని సవాల్ చేశారు. కేసీఆర్ జూట మాటలు ఇక తెలంగాణ ప్రజలు నమ్మరని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. లస్మక్కపల్లి గ్రామ రైతులు మాట్లాడుతూ... పంట పొలాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా 18 గంటలు ఇస్తు న్నారని, వారాబంది నీళ్ల ద్వారా క్రమం తప్పకుండా వస్తున్నాయని అన్నారు. ఇంకో రెండు తడులు నీరు ఇస్తే గుంట పంట కూడా నష్టపోకుండా పండుతాయని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు. అలాగే ఇటీవల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరై మండల కేంద్రంలో టీ కొట్టు వద్ద టీ తాగుతూ పక్కన వైండింగ్ షాప్ ఉండడంతో అతని దగ్గరికి వెళ్లి కరెంటు అంతరాయంతో మోటార్లు కాలుతున్నాయని తప్పులు సమాచారం ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని, విద్యుత్ అధికారులు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారని రైతులు అంటున్నారు. ఈ పంటల పరిశీలనలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరపు సుజాత లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, సత్యనారాయణ, మందాటి అనిల్ రెడ్డి, లస్మక్కపల్లి గ్రామ రైతులు బొంకురి సమ్మయ్య, కూర రాజిరెడ్డి, మేకల రాజిరెడ్డి, లింగాల సమ్మిరెడ్డి, మర్రి సమ్మయ్య, మేకల కోమల్ రెడ్డి, రెడ్డిరాజుల కోమల్, మేకల ఇంద్రారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పాత మార్కెట్ లో జమ్మికుంట సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని మార్కెట్ కార్యదర్శి గగులోతు రెడ్డి నాయక్ ప్రారంభించారు రైతు సోద రులు పండించిన వరి దాన్యమును తేమ, చెత్త, తాళ్ళు, మట్టి పెళ్ళలు లేకుండా శుభ్రపరిచి మార్కెట్ యార్డుకు తీసుకోని రావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన.గ్రేడ్ -ఏ రకానికి. 2,203 కామన్ రకానికి. 2,183 ధరలు లభిస్తాయని తెలిపారు దళారుల కు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి నాయక్ సొసైటీ కార్యదర్శి రవీందర్ సిబ్బంది, రైతులు హమాలీ, దాడువై కార్మికులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను వెంటనే తీర్చాలి...

**- బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి**

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినప్పటికీ రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే యాసంగి పంటకు మద్దతు రేటుతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి ఎకరాన రూ.15000 ఇవ్వాలని, పంట కొనుగోలు విషయంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. పంట భీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, పంట నష్టం కింద పదివేల రూపాయలను వెంటనే అందజేయాలని, ఇంకా అనేక రైతాంగ సమస్యల పైన వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి తిరుపతి రెడ్డి, శక్తి కేంద్రాల ఇంచార్జి లు రమణ రెడ్డి, ఎల్లాగౌడ్, బూత్ అధ్యక్షులు సంతోష్, శ్రీనివాస్, రాకేష్, రాజు, రాంమూర్తి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రైతులకు శాపం

**సూర్య, హుజురాబాద్**

అధికారంలోకి రావడానికి అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అసంబద్ధ విధానాలతో రైతులకు శాపంగా మారిందని బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ప్రదర్శనగా వెళ్లి రెవిన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని, మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని తెలిపారు. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని, వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని అన్నారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ప్రకటించాలని అన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇస్తామన్న 15 వేల రూపాయలు రైతుబంధు, కౌలు రైతులకు 12000, రూ. 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పారిపెల్లి కొండల్ రెడ్డి, వొడ్నాల విజయ్, రావుల భాస్కర్ రెడ్డి, తూర్పాటి రాజు, రావుల వేణు, అంకతి వాసు, యంసాని శశిధర్, యాళ్ల సంజీవ రెడ్డి, ముప్పు మహేష్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, భాస్కర్, వెంకటస్వామి, తిరుపతి రెడ్డి, పున్నం చందర్, గణేష్, సురేష్, గాలయ్య, కుసుమ సమ్మయ్య, తుర్పటి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## సీతంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. వర్షాకాలం మాదిరిగానే గ్రేడ్ ఏకు 2203, గ్రేడ్ బి కి 2183 మద్దతు ధర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఓ ఆదిత్య, పిఏసిఎస్ సిబ్బంది, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కళ్యాణ శాశ్వత సభ్యత్వం కై గాదె రాజిరెడ్డి దంపతులు డబ్బులు అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శ్రీవారి కళ్యాణం శాశ్వత సభ్యత్వం కొరకు గాదె రాజిరెడ్డి – రమాదేవి దంపతులు ఒక లక్ష నూట పదహారు రూపాయలు కమిటీ కి అందజేశారు. ఈనెల 4 వ తేదీ గురు వారం రోజున శ్రీవారి కళ్యాణము సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరికి, వీరి కుటుంబ సభ్యులకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ చైర్మన్, దాచేపల్లి సత్యనారాయణ కోరుకున్నారు.

## తెలంగాణ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ చైర్మన్ కు సన్మానం

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి కుమార్‌ని సోమవారం వీణవంక ఫిషర్ మెన్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఎలవేణి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యకారుల సమస్యలు తెలియజేసి జిల్లా చైర్మన్ బండి మల్లేష్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించారు. కాగా వీణవంక కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు తెలివైన సదయ్య వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రావణవేణి నాగయ్య పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, వీణవంక**

ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆర్ఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రాలలో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయలు పొందాలన్నారు. పచ్చి ధాన్యాన్ని తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీసి శ్రీకాంత్, విస్తరణాధికారి, ఐకేపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**-పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం కమిషనరేట్ పరిధిలో సాధారణ పౌరులు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు చేస్తున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, ఇది అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా మారడంతో మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేసేందుకు ప్రజల భద్రత, రక్షణ దృష్ట్యా నిషేధాజ్ఞలు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు నెల రోజులపాటు అమలులో ఉంటాయని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని చెప్పారు. ఐపిసి-188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. అదేవిధంగా కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్, డ్రోన్ కెమెరాల ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు కూడా పొడిగిస్తున్నట్లు తెలిపారు.

# పార్లమెంటు ఎన్నికలు పూర్తి కాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేస్తాం

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ - టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం**

**సూర్య పెద్దపల్లి**

సమాజానికి నాలుగో పిల్లర్ గా ఉన్నటువంటి జర్నలిస్టులకు ఎన్నికల పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసినందుకు కార్యచరణ రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జర్నలిస్టులు ఆయనతో పాటు పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని మంత్రికిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ తో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులకు రైతు బీమా వలే 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని



కోరారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3 వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని, మహిళలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు, చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 నుంచి 75% వరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నాలుగో స్తంభం లాంటి వారని, వృత్తిపరంగా వారు ఎన్నో ఎదుర్కొంటున్నారని అన్నారు. వారు కోరిన విధంగా జర్నలిస్టు లందరికీ ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలసాని రాజయ్య, దాడుల నివారణ కమిటీ, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం, లింగమూర్తి, ఎండి గౌస్ పాషా, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, జర్నలిస్టులు సామల హరికృష్ణ, బెజ్జంకి నరేష్, లక్ష్మణ్, బిర్రు రంజిత్ కుమార్, పి కుమార్, జంజిరాల లక్ష్మణ్, నాగపురి తిరుపతి, చేగొండ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు**

**సూర్య కోనరావుపేట**

ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపి జిల్లా కార్యదర్శి సురేందర్ రావు డిమాండ్ చేశారు.సోమవారం కోనరావుపేట మండలం కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తానని ఇంతవరకు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వం కౌలు రైతులకు రూ 16 వేలు , ఎండిన పొలాలను రైతులకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా సోమవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ ఇఫ్తార్ విందులో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. రెండు రోజుల నుండి జరుగుతున్న ప్రతిష్ట మహోత్సవానికి విగ్రహ దాత, గ్రామ వాసి మండల పరిషత్ అధ్యక్షురాలు ముసిపట్ల రేణుక, మాజీ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షుడు పూదరి వీరేశం లు జరిగిన ప్రతిష్ట ఉత్సవ పూజల్లో పాల్గొనగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్లా కొండాల్ రెడ్డి, వరుణ్ సీడ్ ఆర్గనైజర్ ఎడ్ల రవీందర్ రెడ్డితో పాటు గౌడ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్సీ జీవారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ దిండిగాల రామస్వామిగౌడ్,ఉప్పుమడుగు ఫ్యాక్స్ వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్ సుందరగిరి మురళి,చెదల శంకర్,నీలి రాజమల్లయ్య,ముక్కెర నరేష్, నీలి నర్సయ్య, సోమ రాజు,జవ్వాజి అక్షయ్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం జగిత్యాలలోని ఇందిరా భవన్ లో జకిలేటీ రాజు రావు(లక్ష్మీ నరసింహారావు) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు, గ్రామ నాయకులు సోమ వెంకటేష్,సుందరగిరి గంగాధర్, దిండిగాల జగన్ జవ్వాజి నవీన్ దుంపల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోనరావుపేట నాయబ్ తహశీల్దార్ గా జయంత్ కుమార్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల నాయబ్ తాహసీల్దార్ గా జయంత్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వెళ్ళగా అక్కడ పనిచేసిన జయంత్ కుమార్ కోనరావుపేటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కొలనూర్ పాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్ కుమార్, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ రామచందర్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**సూర్య కోరుట్ల రూరల్**

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని నాయకులు పిడుగు సందయ్య అన్నారు. మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఏపిఎల్ సీజన్ 1 ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గత పది రోజుల నుండి అయిలాపూర్ గ్రామానికి చెందిన 6 క్రికెట్ టీములు పాల్గొనగా విన్నర్ వెంకట్ వారియర్స్,రన్నర్ కెఎస్ఆర్ టీం. విన్నర్ కు 20 వేల నగదు మెమొంటో,రన్నర్ కు 10 వేల నగదు మెమొంటో ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాజనర్సయ్య గౌడ్, కరుణాకర్ రెడ్డి, పన్నాల అంజిరెడ్డి, నారాయణ, ఎన్ఆర్ఐ బింగిసారపు శ్రీకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య,కోనరావుపేట**



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం జరుగుతుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావపేట మండల కేంద్రంలో కొండ మైసమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులు అమ్మవారికి ప్రతి ఇంటికి బోనం తీసి అమ్మవారికి సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా కార్యదర్శులు చందనగిరి గోపాల్ తాళ్లపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి,మాజీ సర్పంచ్ పోకలరేఖ,నాయకులు నందు గౌడ్,శోభన్,ఎల్లం ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు ..

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఇంటి స్థలం విషయంలో దాడికి పాల్పడ్డ సంఘటనలో గుండో జి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు, గుండోజి రాజేశం, శ్రీనివాస్ అన్నదమ్ములు కావడంతో ఇంటి వద్ద స్వల్ప ఘర్షణ జరగడంతో శ్రీనివాస్ రాజేశం పై గొడ్డలి కామతో దాడి చేయడంతో పాటు గదవ పై, ముఖంపై నోటితో కరచి గాయపరచగా 324 కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎర్రం కవిత సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ముద్రలు వేసిన ఇదే గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఎస్ శ్రీకాంత్ తెలిపారు, ఇంటి నిర్మాణపు రుణము కోసం ప్రైవేటు బ్యాంకులో వెంకటేష్ దరఖాస్తు చేసుకోగా అందులో పంచాయతీ కార్యదర్శి పత్రాన్ని సమర్పించగా అట్టి పత్రం విచారణ కోసం గ్రామపంచాయతీకి రాగా కార్యదర్శి నకిలీ ధ్రువపత్రమని కార్యదర్శి నిర్ధారించుకొని చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- డీఆర్డీఏ పీడీ శేషాద్రి**

**సూర్య కోనరావుపేట**

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ శేషాద్రి అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో నిజామాబాద్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం పాపారావు, ఏపీఎంలు శ్రీనివాస్ ,రాకేష్, సీసీలు యమునా తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలో రైతన్నకు భరోసా ఏది...!?

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**



**సూర్య, హుజురాబాద్**

సరైనా కరెంటు లేక, పంటలకు సరిపోయే నీరు అందక రైతు బాధలు పడుతుంటే కాంగ్రెస్ హయాంలో రైతన్నకు భరోసా ఏది...!? అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ప్రభుత్వం పై పగ తీర్చుకోవడానికి రైతులను సీఎం రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో 30 జిల్లాల్లో నీటి కొరత పెరిగిందని అధికారుల లెక్కలు చెబుతున్నాయని అన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇతర పార్టీలలో ఉన్న నాయకులను మభ్యపెట్టి, భయపెట్టి, నయానో... బయానో... వారిని పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బీ ఫామ్ పై గెలిచిన కడియం శ్రీహరి, సీనియర్ నాయకులు కేకే పార్టీ మారడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నుకున్న ప్రజలను మోసం చేసి ఇతర పార్టీలకు వెళ్లిన కార్యకర్తలు వెళ్లలేదని, మరొక కొత్త నాయకుడు పుట్టుకొస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు.

**కేసిఆర్ పర్యటన విజయవంతం చేయాలి...**

ఈనెల 5న కరీంనగర్ కు టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నకు బాసటగా నిలువడానికి రానున్నారని, ప్రతి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. వంద రోజుల్లో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ను కలచి వేసిందని, అందుకే రైతులకు భరోసా ఇచ్చేందుకు జిల్లాల పర్యటన చేపట్టారని అన్నారు. ఈనెల 5న కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటనకు వస్తున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత మాజీ ఎంపీ, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తోనే సాధ్యమైందని, అందుకే పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు తిరిగి వినోద్ కుమార్ ను ఎంపీగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈనెల 6న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని, రైతులు, ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, ఎం. కొండల్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జీ తులసి లక్ష్మణమూర్తి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల సమ్మయ్య, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి సదయ్య, సమ్మిరెడ్డి, ఎం. శ్రీనివాస్, భాస్కర్ చారి, మోరే మధు, తోగరు శివకుమార్ పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియా ఉత్పత్తి 134 శాతం... అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 109 శాతం

**- జిఎం నరేంద్ర సుధాకర రావు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 55 లక్షల టన్నుల గాను 107 శాతంతో 59.11 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగి ందని ఆర్జీ-3,ఏ.ఎల్.పి జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. సోమవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన సమావే శంలో బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. మార్చి నెలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు నిర్దేశించిన 1.39 లక్షల టన్నులకు గాను గాను 109 శాతంతో, 1.52 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి తో పాటు 1.60 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన 17.30 లక్షల టన్నులకు గాను, 85 శాతంతో 14.70 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. మార్చి నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.50 లక్షల టన్నులకు గాను, 7.36 లక్షల టన్నులు అనగా 134 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 50.57 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీసి 99 శాతం సాధించడం జరిగింది. 9.18 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. సి.హెచ్.పి నుండి మార్చి నెలలో రికార్డు స్థాయిలో 9.18 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన రవాణా లక్ష్యాలను అధిగమించి రికార్డు స్థాయిలో అత్యధికంగా 85.65 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి సరికొత్త రికార్డును సి.హెచ్.పి సాధించిందని అన్నారు.

## జూపిటర్ విద్యార్థులకు ఎస్సై శ్రీధర్ ప్రశంస

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని 'జూపిటర్' ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు నవోదయ పాఠశాలల్లో సీట్లు సంపాదించగ జూలపల్లి ఎస్సై శ్రీధర్ విద్యార్థులను ప్రశంసించారు. జూలపల్లికి చెందిన పాశం కార్తీక, అబ్బాపూర్ గ్రామానికి చెందిన గన్ను వేణుగోపాల్ రెడ్డి ఇటీవల నిర్వహిoచిన పోటీ పరీక్షలకు హాజరై సత్తా చాటారు. 2024- 2025 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు అర్హత సాధించారు. ఎస్సై శ్రీధర్ ఇద్దరు విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులపై విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగితే పెద్దయ్యాక ఉన్నత స్థానం దక్కుతుందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. విద్యార్థుల వెంట జుపిటర్ పాఠశాల కరస్పాండెంట్ అందే కుమార స్వామి ఉన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన విద్యార్థిని

**సూర్య, రాయికల్**



రాయికల్ కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో హాజరై,పరీక్షా ఫలితాలలో వి.అక్షర,6వ తరగతి సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ వేణు,పాఠశాల డైరెక్టర్ లు ఉపాధ్యాయులు అభినందించారు.

## మంచినీటి బోరు బావులను పరిశీలించిన ప్రత్యేక అధికారులు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని గ్రామాలలోని మంచినీటి సరఫరా బావులను, బోరు బావులను సోమవారం ప్రత్యేక అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలను అందిoచారు. గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని, బావుల వద్ద, చేతి పంపుల వద్ద ఏమైన సమస్యలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు తాహాశీల్దార్ కుతుబ్ బుద్దిన్, ఎంపీడీవో శంకర నాయక్, ఎంపివో ప్రవీణ్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ చంద్ర శేఖర తదితరులు ఉన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక రాజు ను సోమవారం అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఐలబోయిన రమేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక రాజు యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు, యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, నాయకులు జెకె శేఖర్ యాదవ్, మారం తిరుపతి యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బిసవేణి, ముఖేష్ యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లేగ దూడ కు భారసాల

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేణి సత్యనారాయణ ఇంట్లో లేగ దూడకు సోమవారం భారసాల చేశారు. సత్యనా రాయణ ఇష్టంగా పెంచుకుంటున్న ఆవుల్లో ఒకటి లేగదూడకు 21 రోజుల క్రితం జన్మనివ్వగా ఆ లేగదూడకు మహాలక్ష్మి రేణుక అని నామకరణం చేసి, నూతన వస్త్రాలు వేసి స్వీట్లు పంపిని చేశారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేయగా గ్రామస్థులు హాజరై లేగ దూడ కు జరిపిన భారసాల ను ఆసక్తిగా తిలకించారు.



## ప్రజలంతా ఓటును నిర్ధయంగా వినియోగించుకోవాలి

**- అదనపు ఎస్పి భీమ్ రావు**

**సూర్య మల్యాల**

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటుని నిర్ధయంగా వినియోగించుకోవాలని అదనపు ఎస్పి భీమ్ రావు అన్నారు. సుమారు మల్యాల మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా నుండి అంగర బజార్ ముత్యంపేట వరకు కేంద్ర భద్రత జవాన్ లో తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి భీమ్రావు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురుచేస్తే తమకు సమాచారం అందించాలని ఎన్నికల నియామవాళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలవకుండా ఓటును ప్రశాంత వాతావరణంలో వినియోగించేందుకు రాజకీయ పార్టీలు ప్రజలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం, కమాండర్ యోగేందర్ సింగ్, కోడి మాల ఎస్ఐ సందీప్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని ముత్యంపేట తాటిపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏపీఎం రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధ్యానం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర 2203 పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కృష్ణమోహన్ ,గంగరాజు, లత, సుధ, సరితా ,లక్ష్మీనారాయణ , రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనాధ వృద్ధులకు అండగా అక్షర పాఠశాల విద్యార్థులు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలంలోని కొల్వాయి అక్షర పాఠశాల విద్యార్థిని విద్యార్థులు , సోమవారం రోజున మంచిర్యాలకు చెందిన శ్రీ సాయి అనాధ వృద్ధాశ్రమానికి అండగా నిలిచారు .తమ వంతు సహాయంగా వృద్ధులకు ?18,860/- విరాళం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల , కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి, మానవసేవే మాధవసేవా అని తెలిపారు. అదే విధంగా విరాళం అందించిన విద్యార్థులను అభినందించి మెడల్స్ అందజేశారు.

## గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కళ్లపల్లి, సిరికొండ, దులూర్, అంబారిపెట, కథలాపూర్, చింతకుంట, పెగ్గర్ల, భూషణ్ రావు పేట, పోతారం, తాండ్రియాల గ్రామాల్లో ఐకెపి అద్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను డి పి ఎం వనజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలకు ధాన్యం ను తరలించి రూ : 2203 మద్దతు ధర ను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర నాయక్, ఎపిఎం నరహరి, సిసిలు తెడ్డు అంజయ్య, అశోక్, విజయ నిర్మల,రాజు , వివోఎలు, రైతులు తదితరులు ఉన్నారు.



# మార్చి నెలలో 150 శాతం బొగ్గు ఉత్పత్తి

**-రామగుండం ఏరియా-1 జీఎం చింతల శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి సంస్థ పరిధిలోని రామగుండం ఏరియా-1 గడిచిన మార్చి మాసంలో 4,01,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 6,01,779 టన్నులతో 150 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 44,95,256 లక్షల టన్నులతో 103 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని చెప్పారు. జిడికెఓసి-5 నిర్ధేశించిన లక్ష్యాలను గడువుకు 29 రోజుల ముందే సాధించుకోవడం జరిగిందని, చివరి ఐదు రోజులలో బొగ్గు రవాణా లో రికార్డ్ లు బద్దలు కొట్టటం జరిగిందని తెలిపారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా తిలక్ నగర్ డౌన్ లోని మూతపడ్డ సింగరేణి స్కూల్ భవనాన్ని ఆధునికరించి స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ గా మార్చి త్వరలో ప్రారంభించుకోవడం జరుగుతుందని జిఎం చెప్పారు. దీంతో గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం లభిస్తుందని అన్నారు. ఇందుకు సంబంధించి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటీవల రెండు సార్లు "స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్" యొక్క నిర్మాణ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించినట్లు వివరించారు.



ఆర్జీ-1 ఏరియాలో ఇప్పటి వరకు 1680 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాల్యుడేషన్ అవగా 1469 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని తెలిపారు. అదే విధంగా 131 మందికి రూ.25 లక్షల చొప్పున ఒకేసారి అమౌంట్ తీసుకోవటం జరిగిందని, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 1621 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జిఎం తెలిపారు.
సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5624 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని, వాటిలో 4856 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 768 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి ఉందని చెప్పారు. సింగరేణి కాలనీలకు శాశ్వత త్రాగు నీరు అందించుట లో భాగంగా జిడికె1అండ్3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో 35 ఎంఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తెలియజేశారు. రూ.18 కోట్ల వ్యయంతో 35 ఎంఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ల నిర్మాణం చేయటం జరుగుతుందని, రాబోయే సంవత్సర కాలంలో ఇది పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా ఏరియా పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎంఎల్ డి మురుగు నీటి శుద్ధి ప్లాంట్ సీవరేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. కార్మికులు, అధికారుల సమిష్టి కృషితో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి జీఎం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఆర్థిక సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను రక్షణ చర్యలు పాటిస్తూ సాధించాలని కార్మికులను విజ్ఞప్తి చేశారు.

## ప్రమాద మృతుడు శ్రీనివాస్ నేత్రాలు సజీవం.

**సూర్య ఓదెల**
ఓదెల గ్రామానికి చెందిన బైరాగి శ్రీనివాస్ వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా తండ్రిని కోల్పోయిన దుఃఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు మరో ఇద్దరు అందులకు చూపు ప్రసాదించడానికి ముందుకు వచ్చి నేత్రదానానికి సహకరించిన మృతుని భార్య రజిత కుమారులు వినోద్, సాయి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి ,రాష్ట్ర కార్యదర్శి బీచ్మాచారి, రామకృష్ణారెడ్డి, నూక రమేష్ ,చంద్రమౌళి, తదితరులు మృతిని కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

## సింగరేణి ఆర్జీ-1జీఎం కార్యాలయంలో ధనలక్ష్మి పూజ

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఫైనాన్స్, ఎకౌంట్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సోమవారం ధన లక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తముగా నిర్వహించారు. డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి అధ్యక్షతన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరం 2024-25 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని, ప్రతి ఆర్థిక సంవత్సరము మొదటి రోజున లక్ష్మి దేవి పూజ చేయడం అనావాయితిగా వస్తున్నట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరము అంతా మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, ఏజియం పర్సనల్ సి.హెచ్.లక్ష్మినారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్, డిజిఎం ఆడిట్ రాజం, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, అకౌంట్స్ అధికారిని శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడి

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం బేగంపేట శివారులోని నాటుసారా స్థావరాల పై అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు దాడి చేసి 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఏసీ ,స్క్వాడ్ సీఐ లు మోసిన్ అలీ , నరేందర్ రెడ్డి మంథని సి ఐ ,రాకేష్ కుమార్ ఎస్సై,లు సాయి కుమార్ వెంకటేశ్వర్ రావు శ్రీనివాస్ మంథని రామగుండం స్టేషన్ మరియు ఏసీ,స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

**- బిజెపి పట్టణ శాఖ**

**సూర్య వేములవాడ టౌన్**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన కూడా రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు రుణమాఫీ మరియు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ఎకరాకు పదివేలు ఇప్పటి వరకు రైతులకు అందించకపోవడం ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన పంటల ధరలపై ఐదువందల బోనస్ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం లాంటి హామీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేసి రైతులను ఆదుకోవాలని తహసీల్దార్‌కి వేములవాడ బిజెపి పట్టణ శాఖ పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా రేపు కరీంనగర్ లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేపట్టబోయే రైతు దీక్ష లో రైతులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మీడియా ద్వారా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, బిళ్ల కృష్ణ, మెరుగు లక్ష్మణ్, అన్నం నర్సయ్య,లక్ష్మిరాజం,కోల మారుతి, సగ్గు రాహూల్, అశోక్, నేరెళ్ళ సాయి బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## కలవచర్ల గ్రామానికి చేరిన ధ్వజస్తంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోనీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమంకు సోమవారం ధ్వజస్తంభం గ్రామానికి చేరుకుంది. ఈనెల మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు దేవాలయంలో ధ్వజస్తంభన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 3వ తేదీన సుప్రభాత మంగళ వాయిద్య తోరణం,ఇతర పూజలు, విష్ణు సహస్రనామం, వాసుదేవ పుణ్యాహవచనం రక్షాబంధనం, 4వ తేదీన సుప్రభాత సేవ, ధ్వజస్తంభ పంచామృత అభిషేకం, 5వ తేదీన ధ్వజ స్థంభ ప్రతిష్టాపన ఇతర పూజలు నిర్వహిస్తారు.



## సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి సక్సెస్

**-70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి**

**-100 శాతం బొగ్గు ఉత్పత్తి**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థలో 2023-24 వ ఆర్థిక సంవత్సరానికి 70 మిలియన్ టన్నులకు గాను 70.02 మిలియన్ టన్నుల తో 100 శాతం ఉత్పత్తి సాధించింది. ఏప్రిల్-01 వ తేదీ నుంచి మార్చి-31వ తేదీ వరకు అనుకున్న లక్ష్యాలను ఛేదించారు. 69.86 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింది. 420.32 మిలియన్ టన్నుల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయడం జరిగింది.



## ఆల్ఫోర్స్ పాఠశాల ఆనందోత్సవ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య మల్యాల**
విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అవసరమని ఒత్తిడి ఉపశమనం కలిగిస్తుందని మల్యాల సిఐ నీలం రవి మల్యాల, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డితో కలిసి జగిత్యాల ఓ ఫంక్షన్ హాల్ లో ఆల్ఫోర్స్ మల్యాల ఎక్స్ రోడ్ ఈ టెక్నో స్కూల్ ఆనందోత్సవ పేరుతో నిర్వహించినటువంటి బడిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి వినాయక విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి విద్యార్థులకు కేయంతల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన ఉండాలని, వివిధ అంశాల పట్ల విస్తృతంగా పట్టుండాలని తెలిపారు. నేడు చాలా మంది విద్యార్థులు సామాజికంగా పట్టు



లేకపోవడంతో వేడుకలలో ఉండడమే కాకుండా చాలా అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత వివిధ బాధ్యతాయుతమైన పనులు చేపట్టి విశేషంగా ఉండాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆశయాలు సాధించి ఆదర్శంగా ఉండాలని సెల్ఫోన్లకు ఇతర వేసనాలకు బానిస కాకుండా ఉండాలని ఎప్పటికప్పుడు విషయాలను తెలుసుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. సమయం చాలా విలువైనది దానిని సద్వినియోగం చేసుకోవాలని చాలా ఉత్తమంగా జీవించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విజయాలకు ప్రతికని, నాణ్యమైన విద్యను పర్యాయపదమని విద్యారంగంలో ఆల్ఫోర్స్ విశేష కృషి చేస్తున్నారని వారి మార్గదర్శకాలు ఎంతో గొప్పదని చెప్పడానికి లేదని చెప్పారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలంగాణ విద్యా రంగానికి ఒక గొప్ప మార్గదర్శకులని, వారు సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తూ ముత్తమంగా ఉంటున్నారని చెప్పారు.విద్యార్థులు ప్రపంచ ప్రమాణాలకు జీటుగా విద్యను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో నూతన వరదని సృష్టిస్తున్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి కుప్రత్యేక అభినందనలతో తెలిపారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ముత్యాలు నాటికలు చాలా ఆకర్షితంగా అయ్యాయి. వార్షిక ప్రణాళికలో బాగా నిర్వహించినటువంటి కోటి పరీక్షలు మరియు క్రీడలు రాణించిన విద్యార్థులకు బహుమతిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చివరి బొట్టు వరకు నీరందించి పంటలను కాపాడుతాం

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



చివరి బొట్టు వరకు నీరందించి పంటలను కాపాడుతామని పట్టభద్రుల ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల ఇందిరా భవన్ లో సోమవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి పదివేల పరిహారం అందిస్తాం అన్నారు. సాగు నీటి ఎద్దడికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణం అని ఆరోపించారు. పదేళ్ళలో ఏనాడు పంట నష్ట పరిహారం ఇవ్వని కెసిఆర్ పరిహారం ఇవ్వాలనడం హాస్యాస్పదం అన్నారు. కెసిఆర్ అనాలోచిత చర్యలతో రాష్ట్రం అప్పుల ఉబిలోకి నెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డీ భవిషత్ లో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తాం అని, రైతులు చెల్లించే భీమా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో మూడు కుంభకోణాలు రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టాయి. భగీరథ గురించి మాట్లాడేందుకు కెసిఆర్ సిగ్గు పడాలి అన్నారు. రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీ ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు కాబోతుంది అన్నారు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినం. 200 యూనిట్ల వరకు విద్యుత్ మాఫీ చేస్తాం అన్నారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి అని జగిత్యాల జిల్లాకు గానీ సాగు నీటికి, తాగు నీటి కి ఒక్క ప్రాజెక్ట్ తీసుకువచ్చారా.. ధర్మపురి నియోజక వర్గ సమస్యల కోసం కొప్పుల ఈశ్వర్ ఎనాడైనా కెసిఆర్ దగ్గరికి వెళ్ళావా..అని ప్రశ్నించారు రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం అని చెప్పిన హామీ ఏమైంది అని నిలదీశారు. నియోజక వర్గం లో సాగు, తాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి ని మూడు నెలల్లో ముప్పైసార్లు కలిసిన కొప్పుల దీక్ష ను ఎవరు నమ్మరన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, టి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేలా కృషి చేయాలని బీజేపీ నాయకుల వినతి



**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని , ఆదుకునేలా కృషి చేయాలని సోమ వారం మండల బీజేపీ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని , కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు అందక పంటలు ఎండిపోయాయని, ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిందని, నష్టం అంచనా వేసి ఎకరాకు 10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని, ఎకరాకు రూ. 20 నుండి 30 వేల వరకు పెట్టుబడి అవుతుందని, ప్రభుత్వం ప్రకటించిన 10 వేల పరిహారం సరిపోదని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ,వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ,క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించి, మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని,రైతు భరోసా కింద కౌలు రైతులుకు ఎకరాకు 15 వేలు, రైతులకు 2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి రైతులను ఆదుకునేలా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కన్న?ట్లు తెలిపారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల బీజేపీ అధ్యక్షుడు నగునూరి శంకర్, నాయకులు మునిగంటి సత్తయ్య, బండి తిరుపతి,కాంతాల శ్రీనివాసరెడ్డి, రాజిరెడ్డి, గంగాధర శ్రీకాంత్, బోయిన లక్ష్మణ్ .చిగురు సంజీవ్,తదితర నాయకులు ఉన్నారు.

## నేటి రైతు దీక్షను విజయవంతం చేయండి

**- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం కరీంనగర్ లో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం వద్ద తలపెట్టిన రైతు దీక్షను విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. . మంగళవారం తలపెట్టిన రైతు దీక్షతోపాటు తదనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ స్థానికంగా కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో ని అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందించాలనే డిమాండ్ తో కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

## సమీకృత వ్యవసాయ పద్ధతుల పైన మహిళా రైతులకు శిక్షణ

**సూర్య బోయినిపల్లి**



హర్గున్ ఆగ్రో ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయిన్ పల్లి మండలంలోని నీళ్లపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం పైన సమీకృత వ్యవసాయ పద్ధతుల పైన మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ టి శ్రావ్య, మనిషా హాజరైనారు. ఈ సందర్భంగా శ్రావ్య మాట్లాడుతూ నేటి సమాజంలో వ్యవసాయంలో సమీకృత వ్యవసాయం చేయడం ద్వారా మహిళా రైతులు ఆర్థికంగా లాభాలు చేకూరేలా ఉంటాయని చెప్పారు దీనిలో ఫిష్ కల్చర్ మరియు డైరీ డెవలప్మెంట్ పౌల్ట్రీ మేనేజ్మెంట్ వీటితోపాటు చీప్ అండ్ గోట్ మేనేజ్మెంట్ గురించి వివరించారు. వీటితోపాటు వ్యవసాయాన్ని నూతన పద్ధతులలో మల్చింగ్ విధానంలో సేంద్రీయ విధానంలో వ్యవసాయాన్ని చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయంలో మహిళా రైతులకు ప్రముఖ పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. మొక్క నాటిన నుండి దిగుబడి వచ్చేవరకు వాటి సస్యరక్షణ చర్యలు, సేంద్రీయ విధానంతో పాటు సమీకృత వ్యవసాయాన్ని ప్రతి మహిళా రైతు వారి ఇంట్లో అజోల పెంపకం, జీవ రసాయనాల పెంపకంతో పాటు జీవన ఎరువులను వాడకంతో భూమిలో మంచి పోషక విలువలు పెరుగుతాయి అలాగే వేసవికాలంలో వేసవి దిక్కులను వాళ్లకు అడ్డంగా దున్నుకోవాలని, దీనివలన భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించి మేలు రకమైన వీరికి శిక్షణ తర్వాత ట్రైనింగ్ కిట్స్ ను అందించడం జరిగింది. సూక్ష్మజీవులు ఉత్పత్తి జరుగుతుందని తెలియజేశారు. వీరితో పాటు జన వికాస కోఆర్డినేటర్ రాజు 50మంది మహిళా రైతులు పాల్గొన్నారు. వీరికి శిక్షణ తర్వాత ట్రైనింగ్ కిట్స్ ను అందించడంజరుగుతుందన్నారు.

## కటిక సేవ సంఘం నూతన కార్యవర్గం

**సూర్య, హుజూరాబాద్**

హుజురాబాద్ పట్టణ కటిక సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కోయల్ కార్ రమేష్, అధ్యక్షులుగా మిర్యాలకార్ చందాజీ, ఉపాధ్యక్షులుగా కోయల్ కార్ దుర్గాజీ, కార్యదర్శిగా కోయల్ కార్ బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా రావులకార్ యాదగిరి, కోశాధికారిగా కోయల్ కార్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా జమాల్ పూర్ అనిల్, కోయల్ కార్ సాయిరాం లతో పాటు ముఖ్య సలహదారులుగా కోయల్ కార్ శ్రీనివాస్, గోగికారి తుక్కాజీ, జమాల్ పూర్ సంతోష్, ఆన్కార్ రమేష్, కోయల్ కార్ శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.



## రైతుల సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం

**సూర్య శంకరపట్నం**



తెలంగాణ రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని,24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్ అమలు చేయాలని సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పండించిన పంటలు తుది దశలో ఉన్నాందువల్ల ఇంకో తడి ఎస్సారెస్పీ కాలువ ద్వార నీరు ఇవ్వాలని,ఇతరత్ర రైతాంగ సమస్యలని తక్షణమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన బోనస్, రైతు భరోసా తదితర ఎన్నికల వాగ్ధాలన్ని సత్వరమే అమలుపర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు నరేందర్,కొయ్యడ అశోక్,మండల దళిత మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, ఓ బి సి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్,సీనియర్ నాయకులు దొంగల రాములు,ఎల్కపల్లి సంపత్,పల్లె శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 13.19 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

**- ఆర్ఎఫ్‌సిఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారం గడిచిన ఆర్థిక సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రం తో పాటు పొరుగు రాష్ట్రాలకు 11.19 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను సరఫరా చేసినట్లు ఆర్ఎఫ్‌సిఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి 445861.89 మెట్రిక్ టన్నులు ఆంధ్రప్రదేశ్‌కు 153383.94 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 183070.44 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 78745.23 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 85862.07 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 99006.03 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 74093.94 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్ శక్తి వినియోగంలో కూడా తక్కువ శక్తితో యూరియా ఉత్పత్తి చేపట్టి ఉత్తమ శక్తి వినియోగ గణాంకాలను కూడా సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యం 1119753.54 మెట్రిక్ టన్నులు సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు సుధీర్ కుమార్ ఝా అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాలు మంత్రిత్వ శాఖకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తహాశీల్దార్ పై కలెక్టర్కు ఫిర్యాదు

**- పట్టాదారునికి తెలియకుండా పట్టా చేసిన తాహశీల్దార్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- ముత్తారం ప్రెస్ క్లబ్ లో రైతు తీర్థాల కొమురయ్య ఆవేదన**

**సూర్య ముత్తారం**



ముత్తారం తాహశీల్దార్ పై ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తీర్థాల కొమురయ్య అనే రైతు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. పట్టాదారునికి తెలియకుండా పట్టా చేసిన తాహశీల్దార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ముత్తారం ప్రెస్ క్లబ్‌లో సోమవారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన రైతు తీర్థాల కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముత్తారం తాహశీల్దారుగా పనిచేసిన తాహశీల్దార్ పుష్పలత తన కుమారుని పేరు మీద ఉన్న ఒక ఎకరం నాలుగు గంటల పట్టా భూమిని పట్టాదారుడైన తన కుమారుని కి తెలియకుండానే ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళకి అక్రమంగా పట్టా చేసిందని, ఈ అక్రమ పట్టాను రద్దు చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ముత్తారం రెవెన్యూ అధికారుల చుట్టూ, ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఎవరు స్పందించడం లేదని కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా పట్టా చేసిన తాహశీల్దారు పై కఠిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కొమురయ్య కోరారు. లేకుంటే రాబోయే రోజుల్లో తాహశీల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు.